

భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

మాడ్గులపల్లి, జనవరి 1 : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం మాడ్గులపల్లి మండలం చర్లగూడెంలోని వారి నివాసానికి వెళ్లి భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ వెంకటాచారి, పోకలరాజు,

అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు సాగాలి

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, జనవరి 1 : నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు నిర్దిష్ట లక్ష్యాలతో కొత్త సంవత్సరంలో ముందుకు సాగాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. నకిరేకల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025లో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఎన్నో అవాంతరాలు, సమస్యలు, వివక్షను ఎదుర్కొంటూ గత కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేయడం వల్లే రాష్ట్రం ప్రగతిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొర్ల వీరయ్య, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, నాయకులు పెండెం సదానందం, సోమ యాదగిరి, నోముల కేశవరాజు, పేర్ల కృష్ణకాంత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరుమర్తికి పలువురి శుభాకాంక్షలు

కట్టంగూర్ : నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలి

● ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డి

నల్లగొండ సిటీ, జనవరి1 : ఈనెల 1 నుంచి 30 వరకు నిర్వహించే జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్‌టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో రోడ్డు భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై పెద్ద ఎత్తున అవగాహన కార్యాక్రమాలు చేపట్టాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 0.02 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లు చెప్పారు. రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలని, ఇందులో విద్యాశాఖ, పోలీస్, ఆర్‌టీఏతో పాటు ఇతర శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి, వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, ఎంవీఐ లావణ్య, కొండయ్య, మల్లికార్జున్‌రెడ్డి, డిపోమేనేజర్ శ్రీనాథ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

యువతకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ కలీముల్లాషరీఫ్

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● షీటీం ఏఎస్ఐ కలీముల్లాషరీఫ్

మిర్యాలగూడ, జనవరి 1: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని షీటీం ఏఎస్ఐ మహ్మద్ కలీముల్లాషరీఫ్ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఇస్తే వారిదే బాధ్యత అన్నారు. చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదుగాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. JS అకాడమీ (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305-All

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	తొలుపునూరి : 9182777638

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

● కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, పార్టీశ్రేణులపై అక్రమకేసులు ● మాజీ ఎమ్మెల్యే కంచర్ల

రామగిరి, జనవరి 1: భవిష్యత్తు మనదే.. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలతో మమేకమైన వారి సమస్యల పరిష్కారానికి పోరాడాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కేటీఆర్‌తో పాటు ఇతర పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన నాయకులు ఘన విజయం సాధించేలా కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు. పార్టీ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు. కార్యక్రమంలో కల్లుగీత అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కటికం సత్తయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, బొర్రా సుధాకర్, జేఏసీ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు, న్యాయవాది మునగాల నారాయణరావు, మాజీ ఆర్‌సీఓ మాలె శరణ్యారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీంపాషా, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కనగల్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య, కౌన్సిలర్ మారగోని గణేశ్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, గున్‌రెడ్డి యుగేంధర్‌రెడ్డి, సింగం లక్ష్మి పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే కంచర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

కంచర్లకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసానికి బుధవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దంపతులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, రమాదేవి దంపతులు వారికి స్వాగతం పలికి కొత్త వస్త్రాలు అందించి శాలువాతో సత్కరించారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



విజేతకు బహుమతి అందిస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్, జనవరి 1 : వాట్సాప్ ముగ్గుల పోటీల్లో విజేతలకు బుధవారం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేశ్, కర్నాటి నరేశ్ బుధవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ఇంటిముందు వేసిన ముగ్గులను మహిళలు వాట్సాప్ ద్వారా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌కు పంపాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు చాలా మంది స్పందించారని, 430 మంది ఫౌండేషన్ వాట్సాప్‌కు ముగ్గుల ఫొటోలు పంపించారని తెలిపారు. అందులో ఉత్తమమైన 40 ముగ్గులను ఎంపిక చేసి ఆయా ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిట్టిపోలు హరిప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

సాయిలు మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం సంతాపం

మునుగోడు, జనవరి1 : సీపీఐ సీనియర్ నాయకుడు జినుకుంట్ల సాయిలు మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. మండలంలోని సింగారం గ్రామానికి చెందిన జినుకుంట్ల సాయిలు మృతి చెందగా, ఆయన స్మారకంగా ఏర్పాటు చేసిన స్తూపాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బొల్గూరి నరసింహ, గురజ రామచంద్రం, సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, ఉప్పునూతల రమేశ్, జిల్లా వెంకటేశం, లక్ష్మారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

సాయి సంస్థాన్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్, జనవరి 1 : షిరిడీ సాయి బాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం సాయి మందిరంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఉప్పల వెంకటరమణ, సభ్యులు తొనుపునూరి రాంబాబు, బండారు వేణుగోపాల్, దాచేపల్లి శ్రీనివాస్, దేవరశెట్టి మధుసూదన్, వలిశెట్టి భిక్షం, జొర్రిగల శ్రీనివాస్, నోముల గోవిందరాజులు, బానాల రాంరెడ్డి, వలిశెట్టి స్వప్న, పిల్లలమర్రి సునీతాశ్రీనివాస్, కోటా రామచొక్కం, పూజారి దుర్గి మురళీధర శర్మ, వినయశర్మ, భక్తులు పాల్గొన్నారు.

పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి: సీపీఎం

పింఛన్‌దారుల నుంచి వివరాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

రామగిరి, జనవరి 1: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌ను రూ.4వేలు, రూ. 6వేలు అందించాలని సీపీఎం పట్టన కమిటీ నాయకులు తుమ్మల పద్మ, కోట్ల అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పానగల్ 1, 2 వార్డుల్లో పెన్షన్స్ కోసం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా నేటికీ హామీ అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఈ నెల 26లోగా పింఛన్ పెంచి అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మైళ యాదయ్య, గుండాల నరేశ్, రుద్రాక్షి యాదయ్య, పిచ్చమ్మ, భారతమ్మ, ఎల్లయ్య, నాగమ్మ పాల్గొన్నారు.

వాసవీ కపుల్స్ క్లబ్‌కు ఐకాన్ అవార్డు

క్లబ్ ప్రతినిధులను సన్మానిస్తున్న క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు

నకిరేకల్, జనవరి 1 : ఉత్తమ సేవలు అందించినందుకు గానూ వాసవీ కపుల్స్ క్లబ్ నకిరేకల్‌కు పాజిటివ్ క్లబ్ ప్రెసిడెంట్ ఐకాన్ అవార్డు దక్కింది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో క్లబ్‌కు అవార్డును, ఆర్‌సీ దేవరశెట్టి సత్యనారాయణకు వైబ్రెంట్ రీజియన్ చైర్ పర్సన్ అవార్డును అందించినట్లు వాసవీ కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, కరుణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, రాగ కవిత, కోశాధికారి శ్రీనివాస్, శ్రీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

● టీఎస్ యూటీఎఫ్

రామగిరి, జనవరి 1: సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న తరుణంలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ జడ్పీ, మండల పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను కేజీబీవీలకు డిప్యూటేషన్‌పై పంపడం సరికాదని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బక్కా శ్రీనివాసాచారి, పెరుమాళ్ల వెంకటేశం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగులు 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని పిలిచి చర్చించాల్సింది పోయి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవాడం సరికాదని తెలిపారు. డిప్యూటేషన్ ఇవ్వడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల మధ్య అంతరాలు సృష్టించి పబ్బం గడుపుపోకావాలని ప్రభుత్వం చూస్తున్నదని పేర్కొన్నారు. డిప్యూటేషన్స్‌ను వెంటనే ఉపసంహరించుకొని సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి యూఆర్ఎస్, కేజీబీవీ, స్కూల్ కాంప్లెక్స్‌లో పనులు సజావుగా సాగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్నారని స్పష్టం చేశారు. 15 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పరాంకుశం

శాలిగౌరారం, జనవరి1 : జాతీయ మానవహక్కుల మండలి ఉమ్మడి జిల్లా కన్వీనర్ వీపూరి పరాంకుశం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎన్జీ కొత్తపెల్లి గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు, చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత కట్టంగూర్ సురేందర్‌రెడ్డి, స్థానికులు సిరుపంగి పరమేశ్, ఓగోటి యాదయ్య, సత్యం, తిరుమలేశ్, అనిల్, దావీదు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చిట్యాలలో కేక్ కట్ చేస్తున్న కాలనీవాసులు

కేతేపల్లి, జనవరి 1 : మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం రాత్రి 12 గంటలు దాటగానే తమ ఇండ్ల నుంచి బయటికి వచ్చి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. తమ ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

చిట్యాలలో..

చిట్యాల : మండల ప్రజలు కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం అర్ధరాత్రి కేకులు కట్ చేసి, కేరింతలు కొడుతూ 2025ను స్వాగతించారు. పటాకులు కాల్చి ఆనందోత్సహాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బుధవారం ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చండూరు: కేక్ కట్ చేస్తున్న గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్

కేతేపల్లి : కొత్తపేటలో ఇంటిముందు ముగ్గు వేసి రంగులు అద్దుతున్న మహిళ

మాజీ మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పలువురు జిల్లా నాయకులు పాల్గొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వివిధ సంస్థల మాజీ చైర్మన్లు రాంచందర్‌నాయక్, పల్లె రవికుమార్, దూదిమెట్ల బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు చెర్కు సుధాకర్, చెర్కు లింగంగౌడ్ ఉన్నారు.



రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, సంఘం నాయకులు

రెడ్డి సంక్షేమ సంఘం నిరుపేదలకు అండగా నిలువాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 1: రెడ్డి సంక్షేమ సంఘం నిరుపేదలకు అండగా నిలువాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం పట్టణంలోని సంఘం భవనంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. భవన నిర్మాణం పూర్తయ్యాక మహిళలు, రైతులకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శాగ జయలక్ష్మీజలంధర్‌రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సంఘం గౌరవాధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాప చెన్నారెడ్డి, పాశం నరసింహారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు తిరుపతిరావు

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

● ఆ పార్టీ మండలాధ్యక్షుడు తిరుపతిరావు

గుర్రంపోడ్, జనవరి 1: మండలంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు కోరారు. మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

బుద్ధవనాన్ని సందర్శించిన బెల్లయ్యనాయక్

బుద్ధడి పాదాలకు పుష్పాంజలి ఘటిస్తున్న రాష్ట్ర గిరిజన అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్

నందికొండ, జనవరి 1 : నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని బుధవారం రాష్ట్ర గిరిజన అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధిడి పాదాలకు పుష్పాంజలి ఘటించారు. జాతక పార్కు, అవకాన బుద్ధ, మహాస్థూపంలోని ధ్యాన మందిరాన్ని ఆయన సందర్శించారు. ఆయన వెంట బుద్ధవనం ఓఎస్‌డీ సుధాన్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతావత్ నాగేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు సపావత్ పాండునాయక్, గిరిజన సంఘం నాయకులు, టూరిజం అధికారులు ఉన్నారు.

బ్యూటీషియన్ కోర్సుతో స్వయం ఉపాధి

ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ ధనలక్ష్మి

రామగిరి, జనవరి 1: మహిళలు, విద్యార్థినులు బ్యూటీషియన్ కోర్సు నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని 35వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి అన్నారు. పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ సత్యసాయి మందిరంలో మహిళలకు ఏర్పాటు చేసిన 45 రోజుల బ్యూటీషియన్ ట్రైనింగ్ కోర్సును బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా పతాధికారులు సంధ్య, జ్యోతి, జిల్లా సేవాదళ్ ఇన్‌చార్జి డీవీరెడ్డి, మహిళా ఇన్‌చార్జి ఝాన్సీ, మహిళా యువజన సమన్వయకర్త జయశ్రీ, శ్రీనివాస గుప్త, జిల్లా రిసోర్స్ పర్సన్ జయప్రకాశ్‌రెడ్డి, విశ్వశ్వర్ పాల్గొన్నారు.